


మన భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




గురువారం 6 ఆగష్టు 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 3

# గ్యాస్ వినియోగదారులు తప్పనిసరి కేవైసీ చేసుకోవలెను

## –ఆగస్టు 15 చివరి తేదీ

భానుపురి /సూర్యాపేట టౌన్



గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ నెల 15 లోపు కేవైసీ చేయించుకోవాలని భారత్ గ్యాస్, హెచ్.పీ గ్యాస్, ఇండియన్ గ్యాస్ డీలర్లు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో గల భారత్ గ్యాస్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్యాస్ డీలర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 15 లోపు గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరు కేవైసీ చేయించుకోవాలని లేనిపక్షంలో గ్యాస్ బండ తోపాటు సబ్సిడీ రాదు అని తెలిపారు.అంతేకాకుండా. అట్టి వినియోగదారుడు కమర్షియల్ ధర రేటుకు సిలిండర్ తీసుకోవాల్సి వస్తుంది అని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం కేవైసీ చేయించాలని చెప్తున్నప్పటికీ వినియోగదారులు జాప్యం చేస్తున్నారన్నారనీ ,ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 లోపు కేవైసీ చేయించుకోవాలని, మీ సమీపంలోని గ్యాస్ డీలర్ల వద్ద గాని, గ్యాస్ డెలివరీ బోయ్ వద్ద గాని కేవైసీ చేయించుకోవచ్చు అన్నారు. ఉజ్వల కనెక్షన్ దారులు కేవైసీ చేయించుకోని ఎడల 350 రూపాయలు సబ్సిడీ నిలిపివేయబడుతుందని, ఈనెల 16 నుండి కేవైసీ చేయించుకొని గ్యాస్ వినియోగదారులు కమర్షియల్ ధర లోకి వెళ్ళటం జరుగుతుందని దీని మూలంగా 2500 నుండి 3000 వరకు గ్యాస్ కొనుగోలు చేయవలసి వస్తుందని తెలిపారు. ఇప్పటికే అధికారులు, డీలర్లు, సోషల్ మీడియా కరపత్రాల ద్వారా కూడా విశేష ప్రచారం నిర్వహించినప్పటికీ జిల్లాలో ఎక్కువ సంఖ్యలో వినియోగదారులు కేవైసీ చేయించుకోలేదని దీని మూలంగా వినియోగదారులతో పాటు డీలర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్, ఇండియన్, హెచ్పి గ్యాస్ డీలర్లు ఇరిగి కోటేశ్వరి, తోట శ్యాంప్రసాద్, పోలోజు శారద, ధరావత్ రామకృష్ణ, గుండపనేని రాజశేఖర్ రావు, సంకినేని గోపాల్ రావు లు పాల్గొన్నారు.

## ది సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మ్యారేజ్ లైన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

### –అధ్యక్షులుగా బండారు రమేష్ ఏకగ్రీవ ఎన్నిక



భానుపురి/ శ్రీశైలం

ది సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మ్యారేజ్ లైన్స్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు బండారు రమేష్ కార్యదర్శి నోముల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు మా శెట్టి మంగమ్మ కోశాధికారి తాటికొండ వెంకన్న లు ఎన్నికయ్యారు.2 సంవత్సరముల కాలపరిమితిగాను ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భముగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు బండారు రమేష్ మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు ఉచితంగా సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ది సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మ్యారేజ్ లైన్స్ అసోసియేషన్ నాయకులు బెలిదే శ్రీనాథ్, నూనే పాండయ్య, నరేంద్రుని నవీన్,గజ్జి రమేష్, మిర్యాల సంపత్, వీర్లపాటి కేశవులు, గార్లపాటి జితేందర్, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

భానుపురి/సూర్యాపేట టౌన్



కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి సూచించారు.బుధవారం సూర్యాపేట పట్టణంలోని 19వ వార్డులో స్థానిక కౌన్సిలర్ పిడమర్తి కీర్తి లవన్ ఆధ్వర్యంలో, ఏఆర్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు పాషా సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా కంటి సమస్యలు పెరుగుతున్నాయని, చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన అనారోగ్యాన్ని నివారించవచ్చన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నాగు నాయక్, గుణగంటి సైదులు, డాక్టర్ బషీర్, డాక్టర్ తేజస్విని, హాస్పటల్ సిబ్బంది, 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసి రూ.100 కోట్ల నిధులు తెచ్చి సూర్యాపేటను అభివృద్ధి చేస్తాం

భానుపురి/సూర్యాపేట టౌన్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించుకుని సూర్యాపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి తెలిపారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 19, 30వ వార్డుల్లో సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డుల్లో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, నిధుల కొరత కారణంగా కొన్ని అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే ముఖ్య మంత్రిని కలిసి భారీగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో సూర్యాపేటలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. అండర్ డ్రైనేజీ పేరుతో రహదారుల ను దెబ్బతీశారని ఆరోపించారు. 60 ఫీట్ రోడ్డులో ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కల్పించేలా జాతీయ రహదారి–65పై అండర్‌పాస్ నిర్మాణాన్ని త్వరలో చేపడతామని వెల్లడించారు. పార్టీలకు అతీ తంగా పట్టణంలోని 48 వార్డుల్లో ఒక్కో వార్డుకు రూ.5 లక్షల చొప్పున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని తెలిపారు. సూర్యాపేట ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తమ దేనని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, 19వ వార్డు కౌన్సిలర్ పిడమర్తి కీర్తి లవన్, 30 వార్డు కౌన్సిలర్ నామ అరుణ ప్రవీణ్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు పింఛన్ నాలుగు వేలకు పెంచాలి

భానుపురి/సూర్యాపేట టౌన్



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల కల్లు గీత కార్మికుల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ.వెంకటేశ్వర్లు హెచ్చరిం చారు. బుధవారం ఈనెల 2న అమర వీరుల యాదిలో మహబూబాబాద్ లో ప్రారంభమైన గీతన్నల చైతన్య యాత్ర సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్ లో యాత్ర బృందానికి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్, పూల సెంటర్, పోస్ట్ ఆఫీస్, కోర్టు సెంటర్, పాత బస్టాండ్ మీదుగా పురవీధులో మోకు, ముస్తాదులు, తాటి, ఈత కొమ్మలు చేత పట్టుకొని మోటారు సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన బహి రంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ జీవో ప్రకారం 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికులందరికీ పింఛన్ ఇవ్వాల న్నారు. రాష్ట్రంలో ఉన్న కోటి తాటి, ఈత చెట్లకు నెంబర్లు వేసి చెట్లను రక్షించాలని డిమాండ్ చేశారు. తాటి, ఈత చెట్లను నరికిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. కోటి వరాల పథకంలో కల్లుగీత సొసై టీలకు ఇచ్చిన భూములకు ఫెన్సింగ్, నీటి సౌకర్యం కల్పించి తాటి ఈత ఖర్జూర చెట్లు పెంచాలన్నారు. వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలన్నారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ మాట్లాడుతూ నీరాకు రాష్ట్ర బడ్జెట్ లో కేటాయించిన 25 కోట్లు, వీరి సంక్షేమానికి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య కృషి అభినందనీయం

భానుపురి /సూర్యాపేట టౌన్



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కు అక్రెడిటేషన్ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడాన్ని స్వాగతిస్తూ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య ఆధ్వర్యంలో వాణిజ్య భవన్ బ్లూసీ కేఫ్ సెంటర్‌లో టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా పాల్వాయి జానయ్య మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య కృషితో న్యాయపోరాటంలో విజయం సాధించా మన్నారు. గత ఏడాది కాలంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవహారం కోర్టు పరిధిలో కొనసాగిం దన్నారు. కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత స్వలాభం కోసం సంఘాన్ని బలహీనపరిచేందుకు, తమకు అనుకూలం గా మార్చేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం నిరంతరం పోరాడు తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2012లో తెలం గాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రిజిస్ట్రేషన్ చేసుకుని జర్నలి స్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నాయకత్వంలో సంఘం ముందుకు సాగుతోం దన్నారు. అక్రెడిటేషన్ కమిటీల్లో సంఘాన్ని కు ప్రాతినిధ్యం కల్పించాలనే అంశంపై రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టును ఆశ్ర యించారని, తాజాగా తమకు అనుకూలంగా తీర్పు రావడం సంతోషకరమన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌కు అక్రెడిటేషన్ కమిటీల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పాల్వాయి జానయ్య కోరారు. ఈ తీర్పు జర్న లిస్టుల హక్కుల సాధనలో ఒక ముఖ్యమైన ముందడుగని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు, జర్నలి స్టులు ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. భవిష్యత్తు లో కూడా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేస్తామని, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తా మని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యులు శ్రీరాముల కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్ పాషా, బిక్షం గౌడ్, చివ్వేంల మండల అధ్యక్షులు కొంగుల సతీష్, కార్యవర్గ సభ్యులు సందీప్, అనిల్ కుమార్, ఎస్ కే ఆసిఫ్, గౌతం, శ్రీను, జంపయ్య, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# డీలిమిటేషన్ బిల్లుపై ప్రత్యేక పార్లమెంటు సమావేశం..?



భానుపురి ప్రతినిధి

డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులపై చర్చించేందుకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను నిర్వహించేందుకు కేంద్రం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఆగస్టు 16, 17, 18 తేదీల్లో ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఉభయ సభల్లో ఆ రెండు బిల్లులను ప్రవేశపెట్టి చర్చలు జరపాలని కేంద్రం భావిస్తోంది. గతంలో మెజార్టీ లేక బిల్లులు వీగిపోగా, ఈసారి 2/3 మెజార్టీ రాబట్టాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

# ఆగస్టు 10న జరిగే “జైల్ భరో”ను జయప్రదం చేయండి

భానుపురి /సూర్యాపేట టౌన్




నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకునేందుకు 2026 ఆగస్టు 10వ తేదీన జరిగే జైల్ భరో’ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిఐటియు - వ్యవసాయ కార్మిక సంఘంబి రైతు సంఘం డివిజన్ కమిటీ ల ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరిగే జైలు భరోను జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలు చేస్తుందన్నారు. నాటి స్వాతంత్ర కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘించి నూతన లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని దీని ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు, 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేసేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తుందని.మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతన విబిజి గ్రామ్ జీ పథకం గా పేరును మార్చి రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ తన బాధ్యతను తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు అమెరికా, బ్రిటన్ న్యూజిలాండ్ తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యవ్యాపారాలు చేసుకొని భారత వ్యవసాయ రంగంలో 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తుందని వీటికి జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీసి అవకాశాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ పెట్టుబడులు, డిజిటల్ అరెస్ట్ అంటే నమ్మవద్దు

భానుపురి/సూర్యాపేట రూరల్

సురక్ష కా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ, సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు విద్యార్థులకు సైబర్ మోసాలు, వాటి నివారణ పట్ల సూర్యాపేట పట్టణ పోలీస్, సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హాజరై సైబర్ మోసాలు జరుగుతున్న విధానం గురించి, వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వతంత్ర దినోత్సవం ఆగస్టు 15 సందర్భంగా ఈ ఆగస్టు మాసాన్ని సురక్ష కా స్థిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ కార్యక్రమం నిర్వహిస్తూ సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రణాళిక చేయడం జరిగిందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన కొద్దీ సమాజంలో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరికి వేగమంతమైన ఇంటర్నెట్ అందుబాటులో ఉంటుందని, ప్రజలకు అవసరమైన వనరులు పెరిగాయని విలాసాలు పెరిగాయని అన్నారు. ఈ క్రమంలో అవగాహన లోపం వల్ల అపరిచితులు చెప్పే మాటలు నమ్మి వివిధ రకాలుగా పెట్టుబడులు పెట్టడం వ్యక్తిగత వివరాలు తెలపడం ఓటిపి పిన్ నెంబర్ వివరాలు తెలపడం వల్ల సైబర్ మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. అపరిచితుల మాటలు నమ్మి ఆన్లైన్లో ఎవరికీ డబ్బులు పంపించవద్దని అన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరగాళ్లు సరికొత్త పంథాలో అమాయకులను మోసం చేస్తున్నారని అన్నారు. సమాజంలో సైబర్ మోసాలు జరుగుతున్న విధానాలను ఆయన విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. గతంలో దేశవ్యాప్తంగా 2024 సంవత్సర కాలంలో 25వేల కోట్లు సైబర్ మోసగాళ్ళు దొంగలించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పోలీసు శాఖ తీసుకున్న చర్యలు, ప్రజా అవగాహన కార్యక్రమాల వల్ల 2025 సంవత్సరంలో సైబర్ మోసాలు చాలా తగ్గుదల నమోదైనది, దీనిపై ఇంకా ప్రజల్లో చైతన్యం రావాలి. సైబర్ మోసానికి గురైన డబ్బు దేశం దాటిపోతోంది అన్నారు. ప్రజల అత్యాశ, దురాశ వల్లనే ఎక్కువ మోసాలు జరుగుతున్నాయి అన్నారు. ఇంటి వద్ద ఉండే డబ్బు సంపాదించవచ్చు అంటే నమ్మి సర్వీస్ ఛార్జీలు చెల్లిస్తున్నారు, డిజిటల్ అరెస్ట్ అంటే భయపడి డబ్బులు పంపిస్తున్నారు, ఆన్లైన్ లో పెట్టుబడితే ఎక్కువ లాభం వస్తుంది అని నమ్మించి తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం చూపి ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టగానే మోసం చేసి డబ్బు దోచేస్తున్నారు. మరి ఇలాంటి సైబర్ మోసాలకు విద్యావంతులు బాధితులు అవుతున్నారు అన్నారు. గతంలో ఇలాంటి మోసాలకు గురైన విధానాన్ని విద్యార్థులు తెలిపినారు. విలువైన బహుమతులు వచ్చాయని, తక్కువ వడ్డీకే లోన్లు ఇస్తామని, లేదా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని ఎవరైనా చెబితే వారిని సైబర్ మోసగాళ్లుగా గుర్తించాలి. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి ఆన్లైన్ ద్వారా ఎలాంటి నగదు బదిలీలు చేయకూడదు. సాంకేతికతపై అవగాహన ఉన్న విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా, తమ కుటుంబ సభ్యులను, చుట్టుపక్కల వారిని కూడా చైతన్య పరచాలి.




# పక్కా ఓటర్ల జాబితాయే లక్ష్యం



భానుపురి/సూర్యాపేట రూరల్

ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఆర్డీవో, తహసీల్దార్తో పాటు బీఎల్ఓ సూపర్వైజర్లు, బీఎల్ఓలతో కలెక్టర్ బుధవారం సూర్యాపేట మండల కేంద్రంలో సూర్యపేట తహసిల్దార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

**ఎన్యూమరేషన్ ఫారాల క్షేత్రస్థాయి పరిశీలన**

సమావేశంలో ప్రధానంగా ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ, డేటా నమోదుపై క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చిన ఫారాలను క్షేత్రస్థాయిలో రీ-వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అన్ కలెక్టెడ్ ఫారాలకు సంబంధించి అబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ కేటగిరీల వారి వివరాలను పక్కాగా నిర్ధారించుకోవాలని చెప్పారు. ఎక్కడైనా డూప్లికేట్ ఓట్లు లేదా ఒకే రకమైన సమాచారం నమోదై ఉంటే వాటిని వెంటనే గుర్తించి సరి చేయాలని ఆదేశించారు. సవరణ ప్రక్రియకు గడువు పొడిగించినందున లభించిన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్క అర్హుడి ఓటు మిస్ కాకుండా, ఎలాంటి తప్పుల్లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేసే బాధ్యత బీఎల్ఓలు, సూపర్వైజర్లపై ఉందన్నారు. కలెక్టరేట్ అధికారులు సైతం మండలాల వారీగా డేటాను క్రాస్ చెక్ చేస్తున్నారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంలో డిక్లరేషన్ ఇచ్చేటప్పుడు ఒక్క చోటే దరఖాస్తు చేస్తున్నాం అని సంతకం చేస్తారని గుర్తుచేశారు. ఒకవేళ కావాలని డూప్లికేట్ ఫారాలు సమర్పించినా, తప్పుడు వివరాలు ఇచ్చినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్ రావు తాహసిల్దార్ సాయి గౌడ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు కలలు కనాలి.. సాధించేలా కష్టపడాలి

భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

ప్రతి విద్యార్థి జీవితంలో గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు ఇప్పటి నుంచే పునాది వేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట లో జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. తరగతి గది విద్యతో పాటు డిజిటల్ బోధన, స్పోర్ట్స్, డిసిప్లిన్ విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి ఎంతో కీలకమని స్పష్టం చేశారు.

**డిజిటల్ విద్యకు ప్రాధాన్యం.. తక్షణమే ఐఎఫ్పీలు మంజూరు**

పాఠశాలలో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ అభ్యర్థన మేరకు పాఠశాలకు వెంటనే ‘ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే 10 కంప్యూటర్లతో కూడిన కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ వసతులను సీఎస్ఆర్ నిధులు లేదా జిల్లా ఫండ్స్ ద్వారా త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. అద్దె భవనంలో ఉన్నప్పటికీ విద్యార్థులకు నీటి వసతి, లైట్లు, ఫ్యాన్లు, బెడ్స్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

**పోటీ తత్వం పెంచుకోవాలి**

విద్యార్థులు తమలో ఉన్న సీనియర్-జూనియర్ హౌసెస్ పోటీల ద్వారా కాంపిటీటివ్ స్పిరిట్, స్పోర్ట్స్ మన్ షిప్ పెంచుకోవాలని సూచించారు. పదో తరగతి తర్వాత ఏ సబ్జెక్ట్ ఇచ్చినా దాన్ని చదివి, నైపుణ్యాలు సాధించే పొటెన్షియల్ మీలో రావాలి. సరైనది ఏది, తప్పు ఏది అని నిర్ణయించుకునే మెచ్యూరిటీని సొంతం చేసుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు కోరిన టేబుల్ టెన్నిస్, ఇతర స్పోర్ట్స్ కిట్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు.

**నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న కలెక్టర్**

తన చిన్ననాటి సైనిక్ స్కూల్ జ్ఞాపకాలను కలెక్టర్ విద్యార్థులతో పంచుకున్నారు. “నేను కూడా మీలాగే ఆరో తరగతిలో ఇల్లు వదిలి స్కూల్లో చేరాను. నాతో పాటు చదివిన బ్యాచ్మేట్స్లో 22 మంది ఈరోజు డిఫెన్స్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్లలో ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తున్నారు. ముగ్గురికి శౌర్య చక్ర అవార్డులు కూడా వచ్చాయని తెలిపారు. నవోదయ విద్యార్థులు భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా మాత్రమే కాకుండా దేశాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారని, వారికి జాతీయ స్థాయిలో సిబిఎస్ఈ ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి రావడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు.

**త్వరలోనే కోదాడలో పక్కా భవనాలు**



కోదాడ ప్రాంతంలో నవోదయ విద్యాలయం కోసం ఎంపిక చేసిన స్థలంలో భవన నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని కలెక్టర్ తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలతో, అకాడమిక్ బ్లాక్, హాస్టల్, స్పోర్ట్స్ ఏరియా, డైనింగ్ హాల్తో కూడిన పూర్తిస్థాయి భవనం ఏడాదిన్నర లోపు అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. తాత్కాలికంగా పాఠశాల రన్ అవుతున్నప్పటికీ, బోధన మరియు అభ్యాసన విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ ఉండకూడదని ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు.

**చదువుతో పాటు టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలి**

ప్రస్తుతం కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలు శరవేగంగా విస్తరిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం తరగతి గది చదువుకే పరిమితం కాకుండా కరిక్యులర్, కో-కరిక్యులర్ ఆక్టివిటీస్తో పాటు నూతన సాంకేతిక అంశాలపై ప్రాథమిక అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి వారి భావి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు.

**విద్యార్థులతో కలిసి భోజనం**

కార్యక్రమం అనంతరం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేకంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు..పాఠశాలను సందర్శించడంతో పాటు కిచెన్ లో విద్యార్థులకు అందుతున్న భోజన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ రోజువారీగా వారికి అందిస్తున్న మెనూపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపల్ ఆదినారాయణ, ఉపాధ్యాయులు రాధాకృష్ణ, గంగాభవాని, జ్ఞానేశ్వరి, రాంబాబు, వైష్ణవి, స్వాతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి



భానుపురి/కేతేపల్లి

నేటి సమాజంలో ఆర్థికంగాబలపడిన వారు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి నాగరాజు అన్నారు మార్కెట్ పల్లి మండలం లోని చెరువుగట్టు గ్రామంలో ఇటీవల దుకాణాలు అగ్నికి ఆహుతి అయి రోడ్డున పడిన రంగా శ్రవణ్ మరియు కర్నాటి ఎల్లయ్య కుటుంబాలకు కేతేపల్లి మండలం ఆర్యవైశ్య సంఘం తరఫున బుధవారం ఒక్కొక్కరికి 8 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆ కుటుంబాలను అన్ని రకాల వైశ్య సంఘాలు చేతనైనంతవరకు ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చిన్న వయసు నుంచే డిజిటల్ భద్రతా నియమాలను తెలుసుకోవాలి

**-ఎస్ ఐ రువ్వా కోటేష్**

భానుపురి/పాలకవీడు



సూర్యాపేట జిల్లా పాలకవీడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బొత్తలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై ముమ్మర అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సురక్ష కా తిరంగా - టువర్డ్స్ ఎ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సు పాలకవీడు సబ్ ఇన్స్పెక్టర్ రువ్వా కోటేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో విద్యార్థులను, ప్రజలను మోసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే డిజిటల్ భద్రతా నియమాలను తెలుసుకోవాలని పేర్కొంటూ జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండి లెక్కింపు

భానుపురి/ సూర్యాపేట కల్చరల్



సూర్యాపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం హుండి లెక్కింపు చేశారు. హుండీ ఆదాయము 14-4-2026 to 5-8-2026 వరకు హుండి లెక్కింపు లో రూ.3,45,352/- లు లభించిందని దేవాలయ ఇ వొ లక్ష్మణరావు, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతుగంటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఆయిటిపాములలో ఉచిత కంటి వైద్య శిబిరం

కట్టంగూర్, ఆగస్టు 5:

లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆయిటిపాముల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు గుడిపాటి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి మంగదుడ్ల శ్రీనివాస్, కోశాధికారి కల్లూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ సూర్యాపేటలో ఉచిత కంటి ఆపరేషన్లు చేయబడునని, సైట్ అద్దాలు రూ.200లకే అందజేస్తారని తెలిపారు. అదేవిధంగా కట్టంగూరు మండల కేంద్రంలో అత్యవసర సమయాల్లో 24 గంటల ఫ్రీజర్ బాక్స్ సేవలు కేవలం రూ. వెయ్యి రూపాయలకే అందుబాటులో ఉంటాయని తెలిపారు. నేత్ర దానం చేయాలనుకునే వారు వెంటనే క్లబ్ సభ్యులను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని కట్టంగూరు మండల, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ప్రతినిధులు కోరారు.

# శాఖ గ్రంథాలయం లో జిల్లా కలెక్టర్..విద్యార్థులతో చిట్ చాట్

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట సెంట్రల్ లైబ్రరీలో అకస్మాత్తుగా తనిఖీ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం సూర్యాపేట పట్టణంలోని సెంట్రల్ లైబ్రరీని అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఎవరికీ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా లైబ్రరీకి చేరుకున్న కలెక్టర్.. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులతో నేరుగా ముచ్చటించారు. లైబ్రరీలోని ప్రతి గదిని పరిశీలించిన కలెక్టర్, అభ్యర్థుల వద్దకు వెళ్లి వారు చదువుతున్న పుస్తకాల గురించి ఆరా తీశారు. ఏం చదువుతున్నారు.. ఏ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతు న్నారు.. నోట్స్ ఎలా ప్రిపేర్ చేసుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు తగిన సూచనలు చేస్తూ, సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. లైబ్రరీలో మౌలిక వసతులు ఎలా ఉన్నాయనే విషయంపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందా, లైటింగ్, ఫ్యాన్లు సరిగ్గా పనిచేస్తున్నాయా, కూర్చునేందుకు కుర్చీలు, బెంచీలు సరిపో తున్నాయా? అని



విద్యార్థులను అడిగారు. లైబ్రరీలో పుస్తకాల లభ్యత, డైలీ వస్తున్న పేపర్లు, మ్యాగజైన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, లైబ్రరీ ని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. లైబ్రరీలో ఎదుర్కొంటున్న సమస్యలేవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అభ్యర్థులకు సూచించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎల్ఐసిలో డిజిన్వెస్ట్‌మెంట్‌ను ఉపసంహరించుకోవాలి

**-నల్లగొండలో ఐసిఈయు ఆధ్వర్యంలో నిరసన**

నల్లగొండ, ఆగస్టు 5:

భారత జీవిత భీమా సంస్థలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మరింత వాటాల ఉపసంహరణ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం నల్లగొండ బ్రాంచ్ 1, 2 కార్యాలయాల వద్ద ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లా యీస్ యూనియన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బ్రాంచ్ 1,2 అధ్యక్ష,కార్యదర్శులు కొప్పు వెంకన్న, ఏ.కరుణాకర్ రావు, ఐ.లక్ష్మీ నారాయణ, సి.హెచ్.రమేష్, ఏజెంట్ల యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 3న ప్రకటించిన ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ఎల్ఐసిలో మరో 2.5 శాతం నుండి 6.5 శాతం వరకు వాటాలను విక్రయించాలని ప్రభుత్వం చూడటం దారుణ మన్నారు. మే 2022లో ఐపీవో ద్వారా ఉపసం హరించిన 3.5 శాతానికి అదనంగా మళ్లీ ప్రజల ఆస్తిని మార్కెట్‌కు కట్టబెట్టడం దేశ ప్రయోజనాలకు విఘాతమని ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది మంది పాలసీదారుల నమ్మకంతో నిర్మితమైన ఎల్ఐసి కేవలం లాభాలు తెచ్చే సంస్థ మాత్రమే కాదని, దేశ ఆర్థిక రక్షణకు, అభివృద్ధికి వెన్నుముకగా నిలుస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని, ఎల్ఐసి ప్రభుత్వ రంగ స్వభావాన్ని కాపాడుకునేందుకు కార్మికులు,



ప్రజాస్వామ్యవాదులు, పాలసీదారులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏజెంట్ల యూనియన్ నాయకులు బి.రామలింగం, నలపరాజు సైదులు, దారం వెంకన్న, ఇటికాల ఉపేందర్, దేశగాని కృష్ణ, విజయ్ కుమార్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆయా బ్రాంచీల ఐసిఈయు నాయకు లు యర్కల యాదయ్య, ఎస్.సందీప్, పల్లపు లింగయ్య, మద్దూరు రామకృష్ణ, లెల్లెల శ్రీనివాస్, గుండగోని శ్రీనివాస్, వింజమూరి శ్రీనివాస్, లకడాపురం రామకృష్ణ, దేవగిరి అంజయ్య, కాటం వెంకటేశం, నామని రామకృష్ణ, పరాంకుశం గోపికృష్ణ, బొల్లు సుధాకర్, వేముల శ్రీనివాస్, పెద్ది రమేష్, ఏ. యాదగిరి, చంద్రమోహన్, మహ్మద్ ఆఫ్సర్, జిన్న శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు

కట్టంగూర్, ఆగస్టు 5 :



మేజర్ గ్రామపంచాయతీ అయిన కట్టంగూర్ లో నెలకొన్న నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ నకిరేకల్ డిప్యూటీ ఈ ఈ రామకృష్ణ తెలిపారు. గ్రామంలో నెలకొన్న నీటి సమస్యలపై స్థానిక సర్పంచి ముక్కామల శ్యామల శేఖర్ విజ్ఞాపన పై బుధవారం గ్రామంలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. మూడు నాలుగు, ఐదు వార్డుల పరిధిలో నీటి సరఫరా వ్యవస్థ తీరును పరిశీలించారు. గ్రామపంచాయతీ ద్వారా నీటి సరఫరాను మెరుగుపరిచేందుకుగాను చెరువు కట్ట వద్ద నుండి కోట మైసమ్మ కూడలి వరకు నూతనంగా పైపులైను నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల శేఖర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కింద అన్ని ప్రాంతాల్లో ఇంటింటికి నీరు వస్తున్నప్పటికీ కట్టంగూర్ లో పనులు పూర్తికాక ప్రజలకు ఇంటింటికి మంచినీరు అందడం లేదని చెప్పారు. మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి మంచి నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వెంట ఆర్డబ్ల్యూఎస్ మండల ఏ ఈ ఎస్.రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# ఓవర్ స్పీడ్... నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణం

**-బ్లాక్ స్పాట్స్ లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

**-ఎస్పీ శరత్ చంద్ర పవార్**

ఆగస్ట్ 05 నల్గొండ :



రాష్ట్ర, జాతీయ రహదారులపై ఓవర్ స్పీడ్ తో నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతున్న కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో నేషనల్ హైవేబి2, 167 రహదారులపై ఉన్న బ్లాక్ స్పాట్స్ రామచంద్ర గూడెం వై జంక్షన్, చింతపల్లి, నందిపాడు, చిల్లాపురం, జంకుతండా క్రాస్ రోడ్లను ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల ఆఫీసర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ప్రమాదాలకు కారణాలు గుర్తింపు**

ప్రధానంగా నేషనల్ హైవేపై అతివేగం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ రూల్స్ విరుద్ధంగా ఓవర్ టేకింగ్, ప్రధాన కూడల వద్ద స్పష్టమైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రోడ్డు మార్కింగ్ జరిగిపోవటం, అక్రమ పార్కింగ్, రాత్రి వేళల్లో అవసరమైన వెలుతురు లేకపోవడం, రహదారులపై అనధికారిక ప్రవేశాల వంటి అంశాలు ప్రమాదాలకు కారణంగా తెలుస్తుందని ఎస్పీ చెప్పారు.

**ప్రమాదాల నియంత్రణకు తక్షణ చర్యలకు ఆదేశం**

ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా క్రాసింగ్, సెంటర్ లైన్లు, రోడ్ మార్కింగ్ లకు రీ పెయింటింగ్, రంబుల్ స్ట్రిప్స్, సీసీ కెమెరాల ఏర్పాటు, బార్ కేడింగ్, రిఫ్లెక్టివ్ హెచ్చరిక బోర్డులు, దిశలు చూపించే సూచికలు, క్యాట్ ఐస్ వంటి పనులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ట్రాఫిక్, పోలీస్ ఇతర శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదకర ఏరియాలను పరిశీలించి లోపాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ వెంట మిర్యాలగూడ ఇన్చార్జి డీఎస్పి రవి, సీఐలు నాగభూషణం, పీఎన్ డీ ప్రసాద్, సోమ నరసయ్య, నాగరాజు, ఎస్ఐ లక్ష్మయ్య, డీటీఆర్ బీ ఇంచార్జ రిటైర్డ్ సీఐ అంజయ్య తదితరులు ఉన్నారు

# నిరుద్యోగ సమస్యలపై నిరంతర పోరాటానికి సిద్ధం



**బీఆర్ఎస్ పట్టబద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, పేద బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేసేందుకు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి ఎనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. పాలక ప్రభుత్వాలు ప్రజలకు అందించే సేవలు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ఉండాలంటే పాలకవర్గాలను ప్రజాస్వామిక రీతిలో ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలను కూడా బలోపేతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి.మగ్దుం పాషా,ధనావత్ చిట్టిబాబు నాయక్, గంగుల బిక్షం యాదవ్, యర్రమల్ల దినేష్, ఎండి.షోయబ్, చీదల్ల వెంకటేశ్వర్లు, పునాటి లక్ష్మీనారాయణ, రమావత్ వినోద్ నాయక్, భూక్య రాంబాబు, ఎక్క మనిదీప్, వల్లపట్ల వినోద్ ఉన్నారు.

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎనుగుల రాకేష్ రెడ్డి**

ఆగస్ట్ 05 నల్గొండ:

నోటిఫికేషన్లపై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ, ఉద్యోగాల భర్తీకి అదేవిధంగా విద్యారంగ సమస్యల నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని నల్గొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పర్యటించారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ కలిసి పలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతతో సమావేశం నిర్వహించారు. ముందుగా పలువురు విద్యార్థుల నుంచి కోచింగ్, ఇతర అంశాలపై వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడారు. పట్టభద్రులు, నిరుద్యోగులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు విద్యార్థులతో కలిసి అవసరమైన ఉద్యమాలు సాగిస్తామని చెప్పారు. కోచింగ్ సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పన ఇతర అంశాలను ప్రభుత్వానికి విన్నవిస్తామని చెప్పారు.

